# విశాలాంధ్రము

(88 మంది తెలుగు ప్రముఖుల పదచిత్రాలు)

ఆవటపల్లి నారాయణరావు

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్

గుంటూరు

# Visaalaandhramu

Aavatapalli Narayana Rao

Editor : Modugula Ravi Krishna

Published by:
Bommidala Srikrishnamurthy Foundation

Publication No. 3

Published on : July, 2016

Back Cover : Pinisetty

Title Design : S. Chandra Mohan

Copies : 1000

Price : Rs. **250/-**

Sole Distributors :
Navodaya Book House
Kachiguda, Hyderabad.
Ph. : 040-24652387

For Copies :

1. Visalandhra Book House
2. For online Edition :
   www.kinige.com
   www.anandbooks.com

DTP & Layout :
Lakshmi Prasanna Graphics
Guntur - 98660 16690

Printing :
Charita Impressions, Hyderabad.
Ph : 040-27678411



చిన్ననాటి స్నేహితుడు, మా కుటుంబ సన్నిహితుడు,
ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సహాధ్యాయి,
సజ్జనుడు, ఆంగ్లాంధ్ర సాహితీవ్రతుడు,
ప్రొఫెసర్ సి. సుబ్బారావును
తలచుకుంటూ.....

**– బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి**

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | వ్యాసపూర్ణిమ | శ్రీరమణ | 7 |
| | మనవిమాటలు | రవికృష్ణ | 11 |
| | శ్రీ ఆవటపల్లి నారాయణరావుగారు | భోగరాజు పట్టాభిసీతారామయ్య | 23 |
| | పీఠిక | ఆవటపల్లి నారాయణరావు | 29 |
| 1. | మహారాజా శ్రీ రావు వేంకట మహీపతి సూర్యారావు బహద్దరుగారు | | 30 |
| 2. | మహారాజా శ్రీ విక్రమదేవవర్మ బహద్దరుగారు | | 39 |
| 3. | శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరుగారు | | 45 |
| 4. | శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాదు బహద్దరుగారు | | 49 |
| 5. | శ్రీమంతు రాజా వాసిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాద్ బహద్దరుగారు | | 58 |
| 6. | రావుబహద్దూరు మోతే గంగరాజుగారు | | 62 |
| 7. | శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు | | 66 |
| 8. | సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు | | 76 |
| 9. | సర్ ముత్తా వెంకటసుబ్బారావుగారు | | 81 |
| 10. | ఆంధ్రభీష్మ న్యాపతి సుబ్బారావు పంతులుగారు | | 86 |
| 11. | సర్ మోచర్ల రామచంద్రరావు పంతులుగారు | | 89 |
| 12. | శ్రీ గంజాం వెంకటరత్నం పంతులుగారు | | 93 |
| 13. | డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు | | 97 |
| 14. | సర్ చిర్రావూరు యజ్ఞేశ్వర చింతామణిగారు | | 102 |
| 15. | శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు | | 105 |
| 16. | శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారు | | 107 |
| 17. | డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు | | 113 |
| 18. | ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు | | 118 |
| 19. | శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు | | 124 |
| 20. | శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహరాజుగారు | | 129 |
| 21. | శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు | | 131 |
| 22. | శ్రీ టి.యన్. రామకృష్ణారెడ్డిగారు | | 134 |
| 23. | శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు | | 135 |
| 24. | ఆనరబుల్ బులుసు సాంబమూర్తిగారు | | 138 |
| 25. | శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు | | 141 |

| | | |
|---|---|---|
| 26. | శ్రీ వి.వి. గిరిగారు | 145 |
| 27. | శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు | 149 |
| 28. | శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు | 152 |
| 29. | శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు | 153 |
| 30. | పండిత డి. గోపాలాచార్యులుగారు | 155 |
| 31. | డాక్టరు అహోబలరావుగారు | 161 |
| 32. | డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు | 167 |
| 33. | డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు | 170 |
| 34. | రావుసాహేబు డాక్టరు గోవిందరాజులుగారు | 172 |
| 35. | డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారు | 175 |
| 36. | రావుబహద్దూరు నాళం పద్మనాభంగారు | 177 |
| 37. | రావుసాహేబు ప్రెశింగు వెంకటరంగయ్యగారు | 179 |
| 38. | రావుసాహేబు కల్లి చిట్టి అబ్బాయినాయుడుగారు | 181 |
| 39. | రావుసాహేబు ఆలపాటి కుటుంబరావుగారు | 183 |
| 40. | రావుసాహేబు గొల్లపూడి నరసింహారావుగారు | 185 |
| 41. | రావుసాహేబు కర్రి అప్పలస్వామిరెడ్డిగారు | 187 |
| 42. | రావుబహద్దూరు దహగం లక్ష్మీనారాయణగారు | 188 |
| 43. | శ్రీ వల్లూరు సూర్యనారాయణరావు పంతులుగారు | 190 |
| 44. | శ్రీ కౌతా సూర్యనారాయణరావుగారు | 193 |
| 45. | శ్రీ చోడవరపు దేవరాజు పంతులుగారు | 195 |
| 46. | శ్రీ అద్దేపల్లి హరిశ్చంద్రుడుగారు | 196 |
| 47. | శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు | 198 |
| 48. | శ్రీ కంచర్ల రామబ్రహ్మంగారు | 200 |
| 49. | శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు | 202 |
| 50. | శ్రీ చుండూరు సీతారామయ్యగారు | 203 |
| 51. | శ్రీ తూముగుంట్ల నాగరత్నంగారు | 204 |
| 52. | శ్రీ కాకరపర్తి భావనారాయణగారు | 205 |
| 53. | శ్రీ ఈదర వెంకటరావు పంతులుగారు | 206 |
| 54. | శ్రీ భాగవతుల శ్రీరాములు పంతులుగారు | 208 |
| 55. | శ్రీ అరవ తిరుపతిరాయ సోదరులు | 209 |
| 56. | శ్రీ బుద్ధ మహాలక్ష్మిగారు | 210 |
| 57. | శ్రీ ఈదర వెంకయ్య పంతులుగారు | 211 |

| | | |
|---|---|---|
| 58. | శ్రీ కొమ్మూరి కాశీవిశ్వనాథంగారు | 212 |
| 59. | దివాన్ బహద్దూరు పి. కేశవపిళ్లెగారు | 213 |
| 60. | శ్రీ ఆర్కాటు రంగనాథం మొదలియారుగారు | 216 |
| 61. | సర్ రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు | 218 |
| 62. | దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు | 223 |
| 63. | శ్రీ వరాహగిరి వెంకటజోగయ్య పంతులుగారు | 227 |
| 64. | శ్రీ చల్లా శేషగిరిరావుగారు | 229 |
| 65. | శ్రీ కె. కోటిరెడ్డిగారు | 231 |
| 66. | శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు | 233 |
| 67. | శ్రీ రాజా పెదసుబ్బరాయశ్రేష్ఠిగారు | 236 |
| 68. | రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు | 237 |
| 69. | శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు | 242 |
| 70. | శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు | 246 |
| 71. | శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు | 248 |
| 72. | శ్రీ మందుముల నరసింగరావు పంతులుగారు | 250 |
| 73. | రావుసాహేబు అనంతపద్మనాభస్వామిగారు | 253 |
| 74. | డాక్టరు గంటి సత్యనారాయణగారు | 254 |
| 75. | కంచర్ల జానకిరామయ్య అందు సన్సు | 256 |
| 76. | శ్రీ శిష్టా వెంకటరావుగారు | 258 |
| 77. | శ్రీ పాత్రుని వెంకటనారాయణగారు | 259 |
| 78. | శ్రీ మల్లాడి సత్యలింగం నాయకరుగారు | 260 |
| 79. | శ్రీ దొమ్మేటి వెంకటస్వామిగారు | 262 |
| 80. | శ్రీ రెడ్డి సన్యాసయ్యగారు | 264 |
| 81. | శ్రీ గూడూరు తాతయ్యసెట్టిగారు | 267 |
| 82. | శ్రీ వెలగల వెంకటరెడ్డిగారు | 268 |
| 83. | శ్రీ గుత్తుల సూర్యనారాయణగారు | 269 |
| 84. | శ్రీ రామదేవు ఆదినారాయణగారు | 270 |
| 85. | శ్రీ గూడాల వెంకటరెడ్డినాయుడుగారు | 271 |
| 86. | శ్రీ పరిమి సోమరాజుగారు | 273 |
| 87. | శ్రీ కర్రి అప్పలస్వామిగారు | 275 |
| 88. | శ్రీ సాలాపు బుల్లి అప్పన్నగారు | 277 |

# వ్యాసపూర్ణిమ

స్మృతులతో, స్తుతులతో ప్రాచీన వాఙ్మయం రూపు సంతరించుకుంది. స్మృతులు అపౌరుషేయాలు. పలుకుట తప్ప గిలుకుట లేదు. సమస్త దేవీదేవతలను, గ్రహకూటమిని స్తుతిస్తూ వెలువడిన నామావళికి పొగడ్తలే ఆలంబన. స్తోత్రాన్ని, తత్కాలచర్యని కలగలిపితే పూజావిధానం అవుతుంది. స్తోత్రపాఠాలు కొన్ని మూలమంత్రాలుగా సమున్నత స్థానాన్ని అధిష్ఠిస్తాయి. వాటిలోంచే సాధకులు బీజాక్షరాలను గుర్తించి, తంత్రంలో నిమంత్రిస్తారు. అదంతా పెద్ద శాస్త్రం. అదొక మహాసముద్రం.

దేవుళ్లని, స్తోత్రాలని పక్కన పెట్టి మనుషుల్లోకి వస్తే వ్యక్తుల్ని సక్రమంగా అంచనా వేసి వారి లోహగుణాన్ని, మనోనైజాన్ని దర్శించి, వాటినొక వర్ణచిత్రంగా ప్రస్ఫుటం చేయగలగడం బ్రహ్మవిద్య. తెలుగు ఋషి తిక్కన సోమయాజి ఆ విద్యను ఉపాసించారు. లేకుంటే మహాభారతాన ధర్మరాజుని "మెత్తని పులి" యని అభివర్ణించి, అయిదక్షరాలలో ఆయన వ్యక్తిత్వాన్ని పోతపోసి నిలపడం సాధ్యం కాదు. యుగాలు గడిచినా అవి శిలాక్షరాలుగా నిలిచాయి. ఆ పోలికకు నేటికీ ఆమోదమే తప్ప ఆక్షేపణ లేదు. మన ఇతిహాసాలలో యిలాంటివి మనసున వత్తి వేసుకు వెదికితే, ఒకటీ అరా దొరకవచ్చు. ఇక బిరుదావళులకొస్తే ఆధునిక యుగంలో శ్రీనాథుణ్ణి "ఈశ్వరార్చన కళాశీలి"గా అత్యంత సముచితంగా సంభావించిన మహనీయునికి జోహార్లు!

సుప్రసిద్ధులను ఆచితూచడం, నిగ్గు తేల్చడం అందునా సమకాలికులను వింగడించ బూనడం అసిధారావ్రతం. అలాంటి సాముగరిడీలలో చేయితిరిగిన చేయి ఆవటపల్లి నారాయణరావుది.

వచన సాహిత్యంలో ఒబ్బిడిగా వ్యాసం రాసి నెగ్గుకు రావడం కష్టం. నాకున్న మిడిమిడి జ్ఞానంలో – పానుగంటివారి సాక్షి వ్యాసాలు ఒకరకంగా అలరించాయి. ముట్నూరివారి లోవెలుగులు మరోవిధంగా మనసున నాటుకున్నాయి. భమిడిపాటి ప్రసంగ పాఠాలు, దేవులపల్లి వాక్చిత్రాలు కర్ణపేయాలు. పరిమళభరితమైన వ్యాసాలను పూయించిన మాలి ఆరుద్ర. యస్వీ భుజంగరాయశర్మ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి శాస్త్ర మెరిగిన వ్యాసకర్తలు. వి.ఆర్. నార్ల కండపుష్టిగల వ్యాసరచనలు చేశారు. నండూరి రామమోహనరావు సంస్మరణ సంపాదకీయాలు (వీటినే ఆరుద్ర వ్యాస పిండాలన్నారు) లబ్జుగా ఉంటాయి. తిరుమల రామచంద్ర గీసిన పెన్‌పోర్ట్రెయిట్స్ "మరపురాని మనీషి" పరంపరలో నాటకీయతను జోడించి వ్యాసానికి కొత్తరుచులు మప్పారు. "నా వాఙ్మయ

మిత్రులు" సంపుటిని చిక్కటి భోగట్టాతో ఆయా వ్యక్తులను కళ్లముందు నిలిపిన పనితనం టేకుమళ్ల కామేశ్వరరావుది. ఇంకా నేనిక్కడ స్మరించని, విస్మరించిన వ్యాసబ్రహ్మలు మరెందరో వుండి వుండవచ్చు. అందరికీ వందనాలు.

మరల యిన్నాళ్లకు సెలువుగా, ఆవటపల్లి నారాయణరావు "విశాలాంధ్రము" వెలుగు చూసింది. తెలుగువారి చేతికందిన పాలపుంత. 1970 సంవత్సరంలో విశాలాంధ్రము తొలి ముద్రణ నా చేతికి చిక్కింది. ఎలాగంటే – మా వూరి రైతుబిడ్డ ఒకాయన గుంటూరు ఏ.సి. కాలేజికి చదువుకెళ్లి బి.ఏ. ఫైనలియర్‌లో యింక చాలనుకుని ఇంటికి చేరాడు. వస్తూ వస్తూ పెట్టే బేడాతోపాటు గదిలో పోగుపడ్డ పుస్తకాలను కూడా గూటికి చేర్చాడు. అతనికేం కష్టం? గుంటూరు నుంచి స్వగ్రామానికి నలభైమైళ్లు యకాయకి ఎడ్లబండిమీద వచ్చేశాడు! ఆ తరువాత పది పన్నెండేళ్లకి పుస్తకాల ప్రస్తావన వచ్చినపుడు దొంతర చూపించాడు. మీకేమైనా పనికొస్తే తీసికెళ్లండన్నాడు. అందులో మహాప్రస్థానం మొదటి ఎడిషన్, అట్టలూడిన అడివి బాపిరాజు నారాయణరావు నవల, 'అభినవ సహదేవ' యేజెళ్ల శ్రీరాములు పశువైద్య చింతామణి, విశాలాంధ్రము (1940, తొలి ఎడిషన్) నేనేరుకున్న నాలుగు పుస్తకాలు. అంతకు ముందు నేను ఆవటపల్లి పేరు వినలేదు. (నక్క పుట్టి నాలుగు వారాలు కాలేదు, ఇంత గాలివాన ఎప్పుడు చూడలేదు అన్నదట.) చదువుతుంటే బలేగా అనిపించింది. అందులోని మహనీయుల గురించి నాకు పెద్దగా తెలియదు. వారిని తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా లేదు. కాని నారాయణరావు వచనశైలి అట్టనించి అట్టదాకా చదివేలా చేసింది. ఆయన కూర్చిన పదబంధాలు అయస్కాంతాలుగా తోచాయి. నిజంగా పెద్ద నిధి దొరికినంత ఆనందం కలిగింది. అతను చదువుకి తిలోదకాలివ్వడం నాకుపకరించింది. ఆంజనేయస్వామి జ్ఞప్తికి వచ్చాడు. "సీతాపహరణమే జరుగకున్న, యీ కపిగానికి రామపాదసేవ దక్కేదా? నా జన్మచరితార్థ మయ్యేదా? రావణబ్రహ్మ! ఏలోకమున నున్నను యీ వాయుపుత్రుని కృతజ్ఞతాంజలులు గైకొనుము"–ఇట్లాగని తిరుగు ప్రయాణంలో పుష్పకంలో కూచుని మారుతి తలపోశాడట (అప్పుడప్పుడు నాకు యిలాంటి కోతి ఆలోచనలు వస్తుంటాయి. ఏనాటి వాసనలో...).

దొరికిన నిధిని చాలా పదిలంగా దాచుకుంటూ, అప్పుడప్పుడు చూసుకుంటూ వచ్చాను. తిరిగి తిరిగి హైదరాబాదు చేరాక, నూతన సహస్రాబ్దిలో పాత్రికేయ మిత్రులు ఐ. వెంకట్రావుతో కలిసి "పత్రిక – మన మాసపత్రిక" నడిపే అవకాశం, అదృష్టం నాకు దొరికింది. ఆ వురవడిలోనే ఆంధ్రవారపత్రికలో వచ్చిన "తెలుగు వెలుగులు" శీర్షికని మోనికా బుక్స్ పక్షాన పుస్తకంగా తెచ్చాం. 1959–61 మధ్యకాలంలో ఆంధ్ర వారపత్రిక ద్వారా సంచలనం రేపిన 'తెలుగు వెలుగులు' శీర్షికకు ప్రేరణ, ఒరవడి విశాలాంధ్రమే. గమనిస్తే అక్కడక్కడా చాలా పోలికలు కనిపిస్తాయి. అలనాటి ఆంధ్రజ్యోతి వారపత్రికలో వచ్చిన కొత్తకెరటాలను ప్రచురించాం. ఇవి రెండూ బహుళప్రాచుర్యం పొందాయి. వరస కుదిరిందనుకున్నాను. పైగా అప్పుడు ఐ.వి.ఆర్. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా వున్నారు. విశాలాంధ్రము వేస్తే వర్ధమాన రచయితలకు పాఠ్యాంశాలు కాగలవనుకున్నాను. ఆవటపల్లిని పరిశీలనకు వెంకట్రావు కిచ్చాను. ఆయన చదివారు గాని వారికెందుకో సొక్కలేదు. కొంచెం నిరుత్సాహపడ్డాను.

దరిమిలా సి.పి.బ్రౌన్ అకాడమీ వ్యవస్థాపకులు, నా మనిషి ఎన్.జె. యశస్వితో ప్రస్తావించి, విశాలాంధ్రము చేతికిచ్చాను. నాలుగోరోజున, "మీ ఇష్టం, ఎన్ని కాపీలు వేయిస్తారో. ముందుమాట

రాయండి. వెంటనే పుస్తకం డిటిపి కివ్వండి” అనేశారు. పుస్తకం పని జరుగుతుండగానే యశస్వి ఆకస్మికంగా కన్నుమూశారు. నన్ను బాగా కుంగదీసిన సందర్భం. పనులన్నీ ఎక్కడివక్కడ ఆగిపోయాయి. కొద్దిగా కోలుకున్నాక నేనే ప్రచురించడానికి సిద్ధపడ్డాను.

ముందుగా బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తిగారిని అడిగాను. ఆయన గౌరవంగా ఆ బాధ్యతను స్వీకరించారు. ఎన్నో చవగండాలను తప్పుకుని 76 యేళ్ల తరువాత కొత్తచిగుళ్లతో విశాలాంధ్రము మనముందుకు వచ్చింది. జీవశక్తి వుందని నిరూపించుకుంది.

ఇలాంటి వ్యాసాలను కూర్చడానికి ప్రత్యేక సామర్థ్యం కావాలి. మొదట ఆ వ్యక్తులను యెఱుక పరచుకోవాలి. ఆనక వ్యక్తీకరణకు కావల్సిన మాటల సరంజామా సిద్ధం చేసుకోవాలి. సత్యాన్ని సూటిగా చెప్పగల తెగువ కావాలి. అప్పుడే వ్యాసకర్త సలక్షణమైన భాష్యకారుడు అవుతాడు. ఆ వ్యాసాలు నాలుగు తరాలపాటు నిలుస్తాయి. ఇందుకు ఉదాహరణగా చెప్పతగినవి చాలా వున్నా భోగరాజు పట్టాభిసీతారామయ్య పరిచయ వ్యాసం ముందుగా చెప్పతగినది. ‘ఆంధ్రభీష్మ’ న్యాపతి సుబ్బారావు, ముట్నూరి కృష్ణారావు, ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి, సర్ సి.వై. చింతామణి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు – ఇలాగ పాతికపైగా పేర్లు యిక్కడ ఏకరువు పెట్టగలను.

ఆవటపల్లి నారాయణరావు ఆనాటి కర్మయోగి. ఇందులోని చాలామందితో ఆయనకు ప్రత్యక్షపరిచయం ఉంది. కొన్ని సందర్భాలకు ప్రత్యక్ష సాక్షి. ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు, భారతి, కృష్ణాపత్రికలు మహోజ్వలంగా నడుస్తున్న తరుణంలో నారాయణరావు ఆ ప్రభలకు అంతర్యామిగా వర్తించారు. మచ్చలేని దేశాభిమాని. ఈ పుస్తకం ఆరంభంలోనే పట్టాభిసీతారామయ్య ఆనాడు అందించిన ఆత్మీయ స్మారక అవటపల్లి ఔన్నత్యాన్ని విశదంగా చెబుతుంది. గమనించండి.

కథనంలో నాటకీయత, చదువరిని ఆసక్తిగా ముందుకు తీసుకువెళ్లే శైలి, పొందిగ్గా కలిసి రావడం ఒక చిత్కళ. ఆ కళని సాధన చేసి అబ్బించుకున్న సిద్ధుడు నారాయణరావు. అందుకు అక్షరసాక్ష్యంగా వదాన్యుడు, ఫక్తు ప్రజల ఆసామి జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిని చదివి చూడండి. ఆ క్రమంలోనే ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య నొకసారి పలకరించండి. ఆ వ్యక్తుల మీద గౌరవం కలుగుతుంది. ఆసరికే గౌరవం వుంటే పదిరెట్లు పెరుగుతుంది. ఆనాటి విశాలాంధ్రములో వసించిన ప్రముఖులు, వారందించిన సేవలు నేటివారికి తెలియదు. చెన్నపట్నం నించి బరంపురం దాకా తానెరిగిన వారిలోంచి వడపోసి ఎనభైఎనిమిది మందిని యిందులో చేర్చారు. వారు మూడు భాగాలుగా కనిపిస్తారు. ఆణిముత్యాలు, మేలి ముత్యాలు, ముత్యాలుగా ఏరుకొని, చదివి ఆనందించాలి. వారి ఛాయాచిత్రాలను తొలి ఎడిషన్‌లోనే మంచి కాగితం మీద పొందుపరిచారు. యథాతథంగా కొత్త ఎడిషన్‌లో భద్రపరిచారు.

స్వాతంత్ర్యం కనుచూపుమేరలో కూడా లేని రోజులవి. రఘుపతి వెంకటరత్నం నాయుడుని అప్పుడు చూడడం ఒక అనుభవం అవుతుంది. మల్లాడి సత్యలింగంనాయకర్ 1850 ప్రాంతంలో రంగూన్ వెళ్లి, నానా కష్టాలు పడి విశేషంగా ఆర్జించారు. దేశాభిమానంతో ఆ రోజుల్లో (1912) ఎనిమిది లక్షల రూపాయలు తను పుట్టిన కాకినాడ జగన్నాథపురానికి దానం చేశారు. ఇప్పటి ధరలతో పోలిస్తే దాని విలువ ఆరువందల కోట్లు! నాయకర్ గురించి తెలుసుకోవడం ఎవరికైనా

బావుంటుంది. విశాలాంధ్రములో సంస్కర్తలు, సదాచార పరాయణులు, ఉదారులు, ధర్మప్రవర్తకులు మనకు దర్శన మిస్తారు. వారంతా స్ఫూర్తి ప్రదాతలు. చిరస్మరణీయులు. వారు గ్రంథస్తులై ముందుతరాలకు తెలియాలి. ఈ పుస్తకం పునర్ముద్రణ లక్ష్యం యిది. అడుగడుగనా మిమ్మల్ని నిలేసి మీ రుచిని ఎంగిలి చేయను. పలువురు మహనీయుల గురించి నమ్మకమైన సాక్షి ద్వారా తెలుసుకోవడం సంతృప్తి నిస్తుంది. చదివి చూడండి.

తరాలు గడిచాయి. కనుక మరుగున పడిన మనుషులకు, పాతబడిన సందర్భాలకు వివరణలు తప్పనిసరి అవుతాయి. వాటిని సమకూర్చటం పెద్ద జిలుగుపని. అదనంగా కొన్ని ఫోటోలు, సమాచారం కూడా ఈ ముద్రణలో చేరాయి. అందుకే కొత్త చిగుళ్లతో వచ్చిందని మొదటే చెప్పాను. ఈ అధోజ్ఞాపికలు, అదనపు సమాచారం ఎంతో శ్రమకోర్చి సమకూర్చి పుస్తకానికి కొత్త కాంతులద్దిన సంపాదకునికి అభినందనచందనాలు. ఆయన పుస్తక ప్రియుడు. అందరికీ ఆప్తుడు. ఇందలి పెద్దలందరి శుభాశీస్సులు రవికృష్ణకి అందితీరగలవని ఆకాంక్షిస్తున్నాను.

"విశాలాంధ్రము మా ఫౌండేషన్ పక్షాన వేద్దాం" అని చదవగానే ఫోన్ చేసి చెప్పారు శ్రీకృష్ణమూర్తిగారు. వారు వెంటనే సరేనన్నా మావల్ల కొంత జాప్యం జరిగింది. అవటపల్లి ఫోటో కోసం గాలించగా చివరికి భారతిలో వచ్చిన చిన్న ఫోటో మాత్రమే దొరికింది. అదనంగా చేర్చిన సంగతులు కొంత సమయం తిన్నాయి. ఇప్పటికే శ్రీకృష్ణమూర్తిగారు నాళం కృష్ణరావు సమగ్ర సాహిత్యం, రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక, మామిడి వెంకయ్య నిఘంటువులను అందంగా ప్రచురించారు. మల్లంపల్లి సోమశేఖరశర్మగారి పేరు వినడమేగాకుండా ఈ శతాబ్దంలో ఆయన వ్యాసాలను చదివే అవకాశాన్ని కలిగించిన ఖ్యాతి కూడా శ్రీకృష్ణమూర్తిగారిదే. వాటిని అమ్మకానికి పెట్టకుండా పుస్తకప్రియులకు యిష్టంగా పంచారు. సదాశయంతో యీ ప్రచురణకు పూనుకొని ఎనిమిది దశాబ్దాల తరువాత విశాలాంధ్రానికి తిరిగి వసంతం తెచ్చిపెట్టిన బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి గారికి తెలుగు సాహితీప్రియుల పక్షాన, జర్నలిస్టు మిత్రుల పక్షాన ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

విశాలాంధ్రమును బొమ్మిడాలవారు వేస్తామన్నారని నేను చెప్పగానే, పసివాడిలా సంబరపడ్డారు ప్రొఫెసర్ సి. సుబ్బారావు. మంచిఅక్షరాన్ని కళ్లకద్దుకొనే ఆచార్యుడు. నా హితాభిలాషి. శ్రీకృష్ణమూర్తిగారికి కూరిమి చెలికాడు, సహాధ్యాయి. వారెక్కడున్నా మురిసి ముగ్ధులౌతారు. ఇందులో పాలుపంచుకొన్న వారందరినీ నిండుమనసుతో దీవిస్తారు.

గాసటబీసటగా ఉన్న గ్రంథకర్త ఛాయాచిత్రానికి రక్తమాంసాలు నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన ఆప్తమిత్రులు, ప్రముఖ చిత్రకారులు శ్రీ పినిశెట్టికి అనేకానేక ధన్యవాదాలు. ఆరోజుల్లోనే అచ్చుతప్పులు లేకుండా ఉత్తమాభిరుచితో విశాలాంధ్రమును వెలయించారు. దానికి సరితూగేలా ఈ ఎడిషన్ ముద్రణకు సహకరించిన వారందరికీ శుభాకాంక్షలు.

హైదరాబాదు **శ్రీరమణ**
01.06.2016

# మనవి మాటలు

తెలుగు పత్రికారంగ పితామహులలో ఆవటపల్లి నారాయణరావు గారొకరు. మన పత్రికారంగాన్ని చికిలీ చేయడంలో చాలామంది కృషిలాగా వారిది ప్రకాశం కాదు; ప్రచ్ఛన్నం.

నారాయణరావు మరీ పూర్వకాలపువ్యక్తి కాదు. ఇటీవలివారే. అయినా వారి జీవిత విశేషాలు మనకు ఆట్టే తెలియవు. గత రెండు సంవత్సరాలుగా చుక్కచుక్కగా సేకరించిన నారాయణరావు జీవిత విశేషాలను మీ ముందుంచుతాను.

నారాయణరావు క్రీ.శ. 1878 లేదా 79లో పుట్టివుంటారు. బందరు, ఏలూరులలో పెరిగారు, చదువుకున్నారు. 30.12.1946 నాడు గుడివాడలో తుదిశ్వాస విడిచారు. అవివాహితుడు. మరణించేనాటికి చిన్న వయసులోనే ఇద్దరు దళిత అన్నాచెల్లెళ్లను పెంచుకుంటున్నారు. ఆయనకు ఇద్దరు అన్నలు. పెద్దాయనపేరు వెంకటనరసయ్య. చిన్నాయన పేరు వెంకట్రామయ్య. ఒక అక్క, ఒక చెల్లెలు. తల్లిదండ్రుల వివరాలు తెలియదు.

తెలుగు పత్రికారంగం, బర్మా ఆంధ్రకార్మిక ఉద్యమం; ఇవి వారి కర్మక్షేత్రాలు. నాటికాలపు పెద్దమనుషులలో రాజాలు, మహారాజాలు, జమీందారులు, ఉద్యోగులు, వ్యాపారులు, భూస్వాములు, బడుగులు, సన్యాసులు, అన్ని పార్టీల రాజకీయనాయకులు – కులమత తారతమ్యం లేకుండా చాలామందితో ఆయనకు పరిచయం వుండేది. ఆ పరిచయం పైపైదికాక ఆయా వ్యక్తుల అంతస్సత్వాన్ని వొడిసిపట్టగలిగినంత స్థాయిలో వుండేది.

పత్రికారంగంలో వారి సేవ గురించి, బర్మాలో ఆంధ్ర కార్మికుల తరపున ఉద్యమం చేసినప్పటి విశేషాలు కొద్ది కొద్దిగా తెలుస్తున్నాయి.

ఏలూరునుండి దేశోపకారి అనే వారపత్రిక వెలువడుతు ఉండేది. దీనిలో రాజకీయ విశేషాలు ప్రధానంగా వుండేవి. సత్తిరాజు సీతారామయ్య (చిత్రకారులు బాపుకి తాతగారు) వ్యవస్థాపకులు. చిలుకూరి వీరభద్రరావు సంపాదకులు. ఏలూరులో మెట్రిక్ గట్టెక్కలేక తిప్పలు పడుతున్న నారాయణరావు 1899 – 1900 ప్రాంతాలలో సహాయసంపాదకునిగా దేశోపకారిలో చేరారు. వీరభద్రరావు పేరుకుతగ్గ మనిషి. నిక్కచ్చిగా పనిచేయటంలోనూ, పని నేర్పటంలోనూ అఖండుడు. అలాంటి వ్యక్తి చేతిలోపడి బాగా తర్ఫీదయ్యారు నారాయణరావు. ముద్రణకు సంబంధించిన అన్ని పనులు అంతోయింతో నేర్చారు.

1892లో కృష్ణాజిల్లా సంఘాన్ని ఏర్పాటుచేశారు. అఖండ భారతదేశం మొత్తంమీద ఇదే మొట్టమొదటి జిల్లా సంఘం. సంఘసంస్కరణ, వర్తకం, రైతుల కష్టసుఖాలు, వ్యవసాయంపట్ల ప్రభుత్వ విధానాలు - ఇలాంటి విషయాలను జిల్లా సంఘ సమావేశాలలో చర్చిస్తుండేవారు. ఆంగ్ల విద్యావంతులు, సంస్కరణాభిలాషులు అయిన పెద్దలు ఇందులో సభ్యులు. సంవత్సరానికి ఒకసారి జిల్లాలోని ఏదోఒక పట్టణంలో సమావేశమై సభలు జరుపుతుండేవారు.

1900లలో కృష్ణాజిల్లా సభలు నరసారావుపేటలో జరిగాయి. అధ్యక్షత వహించినవారు 'ఆధునిక వర్తకసరళి'ని తెలుగువారికి రుచిచూపించిన రెంటాల వెంకటసుబ్బారావు. ఆయన అధ్యక్షోపన్యాసంలో సంఘం తరపున ఒక పత్రిక ప్రచురిస్తే బాగుంటుందని సలహా యిస్తూ, "పత్రిక పెడితే, ఇదిగో నా విరాళం" అంటూ వంద రూపాయలు యిచ్చారు. అదే మూలధనంగా 01.02.1902 నుండి కృష్ణాపత్రిక ప్రారంభమైంది. దీని నిర్మాణంలో పురాణం వెంకటప్పయ్య (వీరి కుమారుడే పురాణం సూరిశాస్త్రి), కొండ వెంకటప్పయ్య, దాసు నారాయణరావు, ముట్నూరి కృష్ణారావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య, వేమవరపు రామదాసు, మోచర్ల రామచంద్రరావు, శెడింబి హనుమంతరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, చెన్నాప్రగడ భానుమూర్తి వంటి బందరు ప్రముఖులందరు ఆర్థికంగా సహకరించారు; నిర్వహణలో పాలుపంచుకొన్నారు; పత్రికకోసమే రచనలూ చేశారు. వీరిలో శెడింబి హనుమంతరావు, కొండ వెంకటప్పయ్య బందరువారు కాకపోయినా న్యాయవాదులుగా అప్పటికి బందరులోనే కాపురముంటున్నారు.

వీరభద్రరావుగారి సలహామీద నారాయణరావును కృష్ణాపత్రిక సహాయ సంపాదకులుగా తీసుకున్నారు. బందరు అంటే వెర్రిప్రేమ వున్న నారాయణరావు మహద్భాగ్యం అనుకొని ఏలూరు నుండి బందరు వచ్చేశారు, కృష్ణాపత్రిక కోసం. కొండ వెంకటప్పయ్య ఒక్కరే తమ స్వీయచరిత్రలో నారాయణరావు కృష్ణాపత్రిక ఆఫీసు మేనేజరుగా పనిచేసేవారు అని రాశారు. అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజువారు తమ జ్ఞాపకాలలోనూ, భారతిపత్రిక, ఆంధ్రపత్రికలో పడిన వ్యాసాలలోను ఇచ్చిన వివరాల ప్రకారం నారాయణరావు సహాయసంపాదకునిగానే చేరారు. కృష్ణాపత్రిక మొదటిరోజుల్లో సంపాదకులుగా కొండ వెంకటప్పయ్య, దాసు నారాయణరావు పేర్లు వుండేవి. వీరు న్యాయవాద వృత్తిలో తలమునకలై వుండేవారు. పైగా పత్రిక మద్రాసులో ముద్రణ అయి, బందరునుండి పంపిణీ అయ్యేది. దానితో ఉపసంపాదకులుగా వున్న నారాయణరావు, కృష్ణారావుమీదే ఎక్కువభారం పడేది. పత్రిక ప్రచారం కోసం, చందాలకోసం, ముద్రణ పనుల నిమిత్తం మద్రాసు తిరగడంలో నారాయణరావుదే ప్రధానపాత్ర. ఈ సంచారంలో ఆయనకు ఆంధ్రప్రాంతం నలుమూలలలోవున్న పెద్దలందరితోను పరిచయం ఏర్పడింది.

దాసు నారాయణరావు మరణం, కొండ వెంకటప్పయ్య బందరునుండి స్వంత వూరు గుంటూరు వచ్చేయడంతో పత్రిక కృష్ణాపత్రిక నిర్వహణ భారం పూర్తిగా నారాయణరావు, కృష్ణారావు మీదే పడింది. వీరిద్దరి కలాలకు పదునెక్కువ. కొండ వెంకటప్పయ్య మితవాది. అందుకని వారి హయాములో పత్రిక బ్రిటిష్‌వారికి ఇబ్బంది కలిగించనిరీతిలోనే జరిగిపోయింది. యువకుల సారథ్యం వచ్చాక పత్రిక వార్తలలో, సంపాదకీయాలలో తేడా వచ్చింది. పాఠకుడికి వేడి పుట్టేటట్లు పదాలలో వాడి పెరిగింది. ప్రభుత్వం దృష్టిలో దేశద్రోహులయినవారి వార్తలు ప్రముఖంగా

పడుతుండేవి. ప్రభుత్వం బలవంతాన మూసివేయించిన ప్రభుత్వ వ్యతిరేక వార్తాపత్రికలు, వాటి సంపాదకుల గురించి ప్రముఖంగా రాస్తుండేవారు. బ్రిటిష్‌వారిని ఫరంగీలని కాస్త చులకన ధోరణిలో పత్రికలలో ప్రస్తావిస్తుండేవారు. ఇదంతా పాలకులలో చురుకు పుట్టించింది. 1908 జులైలో 'తెల్లవారిని తుపాకులతో కాల్చుట' అని కృష్ణారావు రాసిన సంపాదకీయ వ్యాసం ప్రభుత్వానికి తీవ్ర అభ్యంతరకరంగా వుండింది.

ఇక్కడ చిన్న శాఖాచంక్రమణం. పై సంపాదకీయ వ్యాసం ఒకటి కాదు, నాలుగు వ్యాసాల సిరీస్. దీని ముందటివి సాత్విక నిరోధము (21.06.1908), ఈశ్వరద్రోహము, ఆత్మనిగ్రహము (28.06.1908), తరువాతిది మాశుచి, పోలీసు పరిపాలన (12.07.1908) వ్యాసాలు చదవటానికి లభిస్తున్నాయి కాని, అసలు వ్యాసం పత్రికలో కానరావటంలేదు (నెట్‌లో ప్రెస్ అకాడమీ వారి ఆర్కైవ్స్ చూడండి). వ్యాసం ప్రచురితం అయిన తరువాత 'దీనివలన ప్రమాదం వస్తుంది' అని గ్రహించి పత్రిక ప్రతులను తగులబెట్టించారట. అయినా కొన్ని ప్రతులు కృష్ణాజిల్లా కలెక్టర్ స్కాట్ చేతిలో పడ్డాయి. అతగాడు ఆగ్రహించి కృష్ణాజిల్లా సంఘాన్నే మూసివేయించే పనిలోపడ్డాడు. జిల్లా సంఘం ప్రముఖులలో ఒకరు, కృష్ణాపత్రిక పెట్టుబడిదారుల్లో ఒకరు అయిన న్యాయవాది శెడింబి హనుమంతరావు (వీరి స్వగ్రామం గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని పొందుగుల) స్కాట్‌కి స్నేహితుడు. ఆయన పత్రిక సంపాదకవర్గంలో ఒకరు చేసినదానికి జిల్లా సంఘాన్ని అల్లరిపెట్టడం సబబు కాదని నచ్చజెప్పాడు. స్కాట్ అంగీకరించినట్లే అంగీకరించి బలి కోరాడు. స్కాట్‌కి ఇంకొక కోపంకూడా ఉన్నట్టుంది. 18 జూన్, 1908 నాడు స్కాట్ కృష్ణాజిల్లా కలెక్టర్‌గా చార్జ్ పుచ్చుకొన్నాడు. ఇదివరకటి కలెక్టర్ పార్చస్‌లాగా ప్రవర్తించి హాని తెచ్చుకోవద్దని, "క్రొత్త కలెక్టరుగారి విషయమై అనేకులనేక విపరీతపు కథలను జెప్పుచున్నారు గాని యవన్నియు నవిశ్వసనీయము లని నమ్ముచున్నారము" అని హెచ్చరిస్తున్న ధోరణిలో ఒకవార్త పత్రికలో వేశారు (21.06.1908, పుట 4). ఇవన్నీ కలిసివచ్చి, కృష్ణాపత్రిక సంపాదకులుగా ఆ యిద్దరిని తీసివేయాలని పట్టుబట్టాడు. దాంతో 1908 జులై 18న నారాయణరావు, కృష్ణారావు పత్రికకు రాజీనామా యిచ్చేశారు.

ఇంత ఉత్పాతం సృష్టించిన 'తుపాకులతో తెల్లవారిని కాల్చుట' అనే సంపాదకీయం ప్రచురించిన పత్రిక దొరుకుతుందేమోనని ప్రయత్నం చేశాను. ఈ సంపాదకీయం ప్రచురించిన పత్రిక ప్రతులను పత్రికవారే తగలబెట్టేశారని, కృష్ణాపత్రిక చేసిన సాహిత్యసేవపై పరిశోధన సలిపిన సాధనాల వెంకటస్వామినాయుడు రాశారు.

1908 జనవరి నుండి కృష్ణాపత్రిక మార్చిలో ఒక సంచిక, ఏప్రిల్‌లో రెండు సంచికలు తప్ప పరిశీలనకు అన్నీ లభించాయి. ఆ సంచికలు లేకపోవడానికి కారణం భద్రపరచడానికి దొరకకపోవడమే.

12, జులై 1908 సంపాదకీయ పుటలో "క్రిందటి పత్రికలో 5, 6, 7, 8 పుటలు కొన్ని హేతువులచే ప్రచురింపబడలేదని తెలియజేయుటకు చింతిల్లుచున్నాము" అని 'పత్రికాధిపతి' తెలియజేశారు. ఆ తీసేసిన పేజీలలోనే ప్రభుత్వంవారు ఆగ్రహించడానికి మూలమైన వ్యాసాలు,

వార్తలు ఉండి వుంటాయి. తగలబెట్టడం నిజమే అయితే ఆ పుటలవరకు తగలబెట్టి మిగిలిన పత్రికను పంపిణీ చేసి వుంటారు.

మళ్లీ ప్రధాన విషయంలోకి వస్తాను. బాబూ బిపిన్‌చంద్రపాల్ ఆంధ్రదేశ పర్యటనలో, వారి ఉపన్యాసధోరణికి మోహితులై పాల్‌ని వెన్నంటివున్నారు కృష్ణారావు. 1906లో పాల్‌తోపాటు ఆయన బెంగాల్ వెళ్లిపోయారు. దాదాపు 14 నెలలపాటు బెంగాల్‌లోనే వుండిపోయారు. ఈ సమయంలో కృష్ణాపత్రిక పూర్తి బాధ్యతలు నారాయణరావే చూశారు. ఇదంతా ఎందుకు చెప్పడమంటే తెలుగులో పత్రికలస్థాపన, నిర్వహణ కృష్ణాపత్రికకన్నా కనీసం యాభై ఏళ్లు ముందునుంచి వుంది. రాజకీయవార్తలతో, అందులోనూ బ్రిటిష్‌వారిని తీవ్రంగా విమర్శిస్తూ వార్తలు ప్రచురించడంలో మాత్రం కృష్ణాపత్రికదే ప్రధానస్థానం. ఆ పత్రికకు అటువంటి 'షేప్' తీసుకునిరావడంలో నారాయణరావు పాత్రగురించి చెప్పడం ఇక్కడ ప్రధాన ఉద్దేశ్యం.

1908 జులైలో కృష్ణాపత్రికనుండి విరమించుకొన్నాక నారాయణరావు ఎక్కువకాలం ఖాళీగా లేరు. 1908 సెప్టెంబర్ తొమ్మిదినుండి ఆంధ్రపత్రిక వారపత్రికగా బొంబాయినుండి వెలువడటం మొదలైంది. వ్యవస్థాపకుడైన కాశీనాథుని నాగేశ్వరరావుగారి పిలుపుమేరకు బొంబాయి తరలివెళ్లారు నారాయణరావు. అంతకుముందే వారిద్దరు పరిచయస్తులు. ఉత్తరాదిలో జరిగే కాంగ్రెస్ సభలకు వెళ్లినప్పుడు చాలాసార్లు నాగేశ్వరరావుగారింట్లో ఆతిథ్యం పొందివున్నారు నారాయణరావు.

బొంబాయినుండి వెలువడే ఆంధ్రపత్రికకు మొదటి సంపాదకులు ఎవరు అనేది కొన్నాళ్లు ఒక ప్రశ్నగా వుండింది. పత్రికపై సంపాదకుని పేరు వేయకుండా చాలాకాలం గడిపారు. ఆంధ్రపత్రిక మదరాసుకు మారిన తరువాత, దైనిక పత్రికనుకూడా మొదలుపెట్టిన తరువాత ఎప్పటికో 1922 డిసెంబరునుండి సంపాదకునిగా కాశీనాథునివారి పేరువేయడం మొదలుపెట్టారు. ఆంధ్రవారపత్రికకు మొదటి సంపాదకుడు నారాయణరావే. "పంతులుగారు 1908 సెప్టెంబరు 9వ తారీఖు బుధవారంనాడు బొంబాయిలో స్థాపించిన ఆంధ్రపత్రికకు నేను సంపాదకుడుగా వెళ్లడం తటస్థించింది" అని కాశీనాథునివారి వ్యాసంలో నారాయణరావు రాశారు. మదరాసునుండి వెలువడిన ఆంధ్రదినపత్రికకు గాడిచర్ల హరిసర్వోత్తమరావు మొదటి మూడేళ్లు (1914 – 1917) సంపాదకులు.

బొంబాయిలో పనిచేస్తున్నప్పుడు నారాయణరావు ఆధ్వర్యంలో ఒక గొప్పపని జరిగింది. 1910 – సాధారణనామ సంవత్సరం – తెలుగు పత్రికా ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యేక సంచిక ప్రచురించబడిన అసాధారణ సంవత్సరం. ప్రత్యేక సంచిక అనే 'కాన్సెప్ట్' అప్పటికి కొత్త. "వివిధ వ్యాసములతోను, జిత్రపటములతోను" ముద్రించిన ఆంధ్రపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక ఆంధ్రులను మురిపించింది. కొత్తరుచి మప్పింది. ఉగాది ప్రత్యేక సంచికలకోసం తహతహగా ఎదురుచూసేటట్లు చేసింది.

మీరు ఆంధ్రపత్రిక పాత ఉగాది సంచికలు ముఖ్యంగా 1950లోపువి దొరికితే పరిశీలించండి. ఆనందం, ఆశ్చర్యం, అద్భుతం ముప్పిరిగొంటాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Visalandhramu**

* * *